## టీబీ ముక్త్ భారత్ పకడ్బందీగా నిర్వహించాలి

- మంచిర్యాల డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్

మంచిర్యాల అర్బన్, మే 13 : దేశ వ్యాప్తంగా చేపట్టిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని వైద్య, ఆరోగ్యశాఖ అధికారి హరీశ్ రాజ్ అన్నారు. కలెక్టరేట్ సమవేశ మందిరంలో మంగళవారం ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీ, సూపర్‌వ్వైజర్లు, టీబీ నియంత్రణ అధికారులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో 19 నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. 100 రోజుల పాటు కొనసాగుతుందని చెప్పారు. ఇందులో భాగంగా త్వరగా వ్యాధిని గుర్తించి, సరైన చికిత్స అందించడం, ప్రజల్లో మధుమేహం, హెచ్ఐవీ, క్యాన్సర్, గుండె, కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి, పరీక్షలు చేయించడం, జిల్లాలోని 100 శాతం ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీల ద్వారా బాధితులను గుర్తించి, గ్రామంలోనే పరీక్షలు నిర్వహించేందుకు 2 వాహనాలు కేటాయించి, ఎక్స్‌రే, పరికరాలు, సాంకేతిక నిపుణులను అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ఆడబిడ్డకు పెళ్లి కానుక


యువతికి పుస్తె, మట్టెలు, నగదు అందిస్తున్న నాయకులు

కాసిపేట, మే 13 : కాసిపేట మండలం నగరం గ్రామంలోని మున్నూరు కాపు పేదింటి ఆడబిడ్డ కీర్తనకు ఆ సంఘం నాయకులు, కులస్తులు అండగా నిలిచారు. కీర్తన వివాహం బుధవారం ఉండగా, సంఘం నుంచి పెళ్లి కానుకగా సాయం అందించారు. అధ్యక్షుడు అట్టెపల్లి శ్రీనివాస్ పటేల్ అధ్యక్షతన యువతి ఇంటికి వెళ్లి పుస్తె, మట్టెలు, చీర, రూ.5116 అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లచ్చన్న పటేల్, మండలాధ్యక్షుడు అట్టెపల్లి శ్రీనివాస్ పటేల్, జిల్లా యూత్ అధ్యక్షుడు తేండ్ర శ్యామ్ పటేల్, నామసామి రాజు, ఉస్కమల్ల గోపాల్ పటేల్, ఉపాధ్యక్షుడు మడిపల్లి తిరుపతి పటేల్, పెద్దపల్లి శంకర్ పటేల్, గుర్రాల వేణు పటేల్, పానగంటి అశోక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశాలకు 15న కౌన్సెలింగ్

ఆసిఫాబాద్ టౌన్, మే 13 : గిరిజన సంక్షేమ గురుకులాల్లో 2025–26 విద్యా సంవత్సరంలో ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు 15వ తేదీన కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు గురుకులాల సమన్వయాధికారి అగస్టిన్, స్థానిక పీటీజీ గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ భద్రయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. 2024–25 విద్యాసంవత్సరంలో పదోతరగతి ఉత్తీర్ణులైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు సరైన ధ్రువపత్రాలతో ఉట్నూర్ లాల్‌టెక్డిలోని గిరిజన గురుకులంలో నిర్వహించనున్న కౌన్సెలింగ్‌కు హాజరవ్వాలని సూచించారు. ఉదయం 10 గంటలకు కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందని, విద్యార్థులు హాజరై, గురుకుల విద్యను సద్వినియోగం చేసుకోవాల తెలిపారు.

## జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి బాధ్యతలు


కలెక్టర్ కుమార్ దీపక్‌కు పూలమొక్క అందజేస్తున్న పౌర సంబంధాల శాఖ అధికారి కృష్ణమూర్తి

నస్పూర్, మే 13 : జిల్లా పౌర సంబంధాల అధికారిగా కృష్ణమూర్తి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నస్పూర్‌లోని సమీకృత కార్యాలయంలో కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ మోతీలాల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, మొక్క అందజేశారు. ప్రస్తుతం ఓడీపై జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తుండగా, పూర్తి అదనపు బాధ్యలతో ఇక్కడకు వచ్చారు.

## లైంగిక వేధింపులపై ఫిర్యాదు చేయాలి


మందమర్రిలో మాట్లాడుతున్న అడ్వకేట్ పార్వతీశం

మందమర్రి, మే 13 : మహిళా ఉద్యోగులు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గురైతే సంబంధిత ఇంటర్నల్ కమిటీ సభ్యులకు ఫిర్యాదు చేయాలని విశాఖపట్నం రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ అడ్వకేట్ వీ పార్వతీశం సూచించారు. మందమర్రి పట్టణంలోని సింగరేణి స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో మంగళవారం అవగాహన కల్పించారు. మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకే కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఏరియా జీఎం జీ దేవేందర్, ఎస్వోటూ జీఎం విజయ్ ప్రసాద్, వీటీసీ మేనేజర్ శంకర్, ట్రైనింగ్ అధికారి అశోక్, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల ఇంటర్నల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల తనిఖీ


సిబ్బందితో మాట్లాడుతున్న డీపీఎం రమేశ్

దండేపల్లి, మే 13 : దండేపల్లి మండలం రెబ్బెన్‌పెల్లి, నెల్కివెంకటాపూర్, మాదాపూర్, కొండాపూర్, కాసిపేట, వెల్గనూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం డీపీఎం రమేశ్ తనిఖీ చేశారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచించారు. కేంద్రాల వద్ద సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం బ్రహ్మయ్య, జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు అనిత, సీసీలు కొమురవెల్లి, లావణ్య, ఐకేపీ సిబ్బంది, రైతులు, నిర్వాహకులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాల అర్బన్, మే 13 : ఈ–సాల్యూషన్ విద్యాంజలి 2.0 సంస్థ తమ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్, స్వీపర్, పీఈటీ, ఇంగ్లిష్ టీచర్‌లు ఏడాది నుంచి అనంత ఈ–సాల్యూషన్ విద్యాంజలి 2.0 సంస్థ ద్వారా విధులు నిర్వహిస్తున్నారన్నారు. వారికి 8 నెలల గడిచినా సంస్థ నిర్వాహకులు వేతనాలు చెల్లించలేదని తెలిపారు. ఈ మేరకు కలెక్టర్, డీటీడీవో, డీఈవో, ఐటీడీఏ పీవోలకు వినతి పత్రాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

## హక్కు పత్రాలుంటేనే సాగు చేయాలి


ఎడగట్టలో రైతులతో మాట్లాడుతున్న ఫారెస్ట్ రేంజర్ సదానందం

కోటపల్లి, మే 13 : అటవీ హక్కు పత్రాలు ఉన్న రైతులే పోడు భూములు సాగు చేయాలని కోటపల్లి ఫారెస్ట్ రేంజర్ సదానందం పేర్కొన్నారు. మండలంలోని పారుపల్లి, ఎడగట్ట, పిన్నారం రైతులతో మంగళవారం ఆయన సమావేశం న్విహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హక్కు పత్రాలు లేని రైతులు భూములు సాగుచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీట్ అధికారి సదానందం, పంచాయతీ కార్యదర్శి రాళ్లబండి సంతోష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు వెంటనే పరిష్కరిస్తాం


రెడ్డిపల్లిలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

భీమారం, మే 13 : భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టంలో భాగంగా స్వీకరిస్తున్న దరఖాస్తులను పరిష్కరిస్తామని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ స్పష్టం చేశారు. భీమారం మండల కేంద్రంలోని రైతు వేదికతో పాటు, రెడ్డిపల్లి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సులను అదనపు కలెక్టర్ మోతీలాల్‌తో కలిసి పరిశీలించారు. అలాగే మండల కేంద్రంలోని నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు, మద్దికల్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, రెడ్డిపల్లి అంగన్‌వాడి కేంద్రంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యా లు పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలి


మాట్లాడుతున్న మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నదీమ్ అహ్మద్

జైనూర్, మే 13 : పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నదీమ్ అహ్మద్ అన్నారు. జైనూర్ మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎండబ్ల్యూవో మాట్లాడుతూ.. మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు, ఈ పాఠశాలల్లో అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్య బోధన జరుగుతున్నట్లు చెప్పారు. కాగజ్‌నగర్ బాలుర మైనారిటీ పాఠశాలలో ఇంటర్ వరకు ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని, బాలికల కోసం ఆసిఫాబాద్, జైనూర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ఆర్ఎల్‌సీ పుష్పలత, అకాడమిక్ కో–ఆర్డినేటర్ రిజ్వాన్, ప్రిన్సిపాల్ మల్లేశ్వరి, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబు తాలిబ్, సన్‌రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జమీల్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు షేక్ రషీద్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ ఖాన్, నాయకులు షేక్ హైదర్, ఖదీర్, ఇక్బాల్, మౌలానా దస్తగిర్, తదితరులున్నారు.

## సిబిల్ పరిశీలన త్వరగా పూర్తిచేయాలి

లక్సెట్టిపేట, మే 13 : రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్ పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈడీ చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. లక్సెట్టిపేట ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జన్నారం, లక్సెట్టిపేట, దండేపల్లి మండలాలకు సంబంధించి బ్యాంక్ మేనేజర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల అధికారులతో సంయుక్త మండల బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. లీడ్ బ్యాంచ్ మేనేజర్ తిరుపతి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి జనార్దన్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తులను 15వ తేదీలోగా పరిశీలించి, సంబంధిత మండల, మున్సిపల్ అధికారులకు అందించాలని తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన కమిటీలు అభ్యర్థులను పారదర్శకంగా ఎంపికచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అవినాష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈడీ చాతరాజుల దుర్గాప్రసాద్

## కేంద్రాల్లోనే కొనుగోళ్లు చేపట్టాలి


గిరివెల్లి కొనుగోలు కేంద్రం పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ డేవిడ్

దహెగాం, మే 13 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వడ్ల కొనుగోళ్లు చేపట్టాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. దహెగాం, లగ్గాం, గిరివెల్లి, కొంచవెల్లి, కల్వాడ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం సందర్శించారు. ఇండ్ల వద్ద, వేరే చోట్ల వడ్లు కొనుగోలు చేయవద్దని సూచించారు. వర్షాలు పడే అవకాశాలున్నాయని, త్వరితగతిన కాంటాలు పెట్టి మిల్లులకు తరలించాలన్నారు. డీఏవో శ్రీనివాస్‌రావు, డీసీవో రాథోడ్ బిక్కు, డీటీలు లలిత, రాజ్‌కుమార్, శ్రీనివాస్, ఏవో రామకృష్ణ, సీఈవో నారాయణ, ఏఈవోలు వంశీ, సుస్మిత, ఆనంద్‌రావు, కళ్లాల ఇన్‌చార్జిలు ఉన్నారు.

రెబ్బెన, మే 13 : రెబ్బెన మండలం ఇందిరానగర్, నారాయణపూర్ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ డేవిడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోళ్లలో వేగం పెంచాలని, వచ్చిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సూచించారు. అనంతరం కొమురవెల్లి గ్రామానికి వెళ్లగా, అక్కడి రైతులు స్థానికంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. పీడీ దత్తరావు, తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఏపీఎం వెంకటరమణశర్మ తదితరులు ఉన్నారు.

## పారిశుధ్య పనులపై శ్రద్ధచూపాలి

మందమర్రి రూరల్, మే 13 : పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో మంగళవారం ఎంపీవో సత్యనారాయణతో కలిసి పర్యటించారు. పారిశుధ్య పనులను పరిశీలించారు. దోమల నివారణకు చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. వాటర్ అండ్ శానిటేషన్‌కు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. సెగ్రిగేషన్ షెడ్‌లో కంపోస్టు ఎరువు తయారు చేయాలని సూచించారు. నర్సరీని పరిశీలించి, మొక్కలు వంద శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, వేసవి దృష్ట్యా తాగు నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, పైపులైన్ల లీకేజీలుంటే సరి చేయాలని పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్‌ను ఆదేశించారు.


వెంకటాపూర్‌లో నర్సరీని పరిశీలిస్తున్న డీపీవో వెంకటేశ్వర్‌రావు

## మూగజీవాలు రవాణా చేస్తే చర్యలు


జైపూర్ ఏసీపీ కార్యాలయంలో సూచనలు చేస్తున్న ఏసీపీ వెంకటేశ్వర్లు

జైపూర్, మే 13: అనుమతులు లేకుండా జంతువులను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఏసీపీ పరిధి భీమారం, శ్రీరాంపూర్, జైపూర్ మండలాల్లోని వివిధ గ్రామాల మాంసం విక్రయదారులతో మంగళవారం ఏసీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో జంతువులను ఇష్టం వచ్చినట్లు వధించి, మాంసం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబందనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, జైపూర్, భీమారం, శ్రీరాంపూర్ ఎస్ఐలు శ్రీధర్, శ్వేత, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూముల స్వాధీనం

కాసిపేట, మే 13 : అనర్హులైన పోడుదారుల కాస్తులో ఉన్న అటవీ భూములను స్వాధీనం చేసుకోనున్నట్లు డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ప్రవీణ్ నాయక్ పేర్కొన్నారు. మండలంలోని ముత్యంపల్లి సెక్షర్ పరిధి వెంకటాపూర్ బీట్‌లో మంగళవారం సంబంధిత అక్రమ పోడుదారులు ఈ ఏడాది నుంచి అటవీ భూమిలో పంట పండించేందుకు వీలు లేదని, అటవీ శాఖ స్వాధీనం చేసుకుంటుందని అటవీ సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. అందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, వాచర్ లక్ష్మణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ప్రవీణ్ నాయక్

## సీహెచ్‌పీ ఎస్ఈ కి వినతి

రెబ్బెన, మే 13 : బెల్లంపల్లి ఏరియా గోలేటి సీహెచ్‌పీలో విధులు నిర్వహిస్తున్న బెల్ట్ క్లీనింగ్ కార్మికులను ఆందోళనకు గురి చేయడం మానుకోవాలని తెలంగాణ బొగ్గు గనుల కాంట్రాక్టు కార్మికుల సంఘం (టీబీజీకేఎస్ అనుబంధం) ఏరియా అధ్యక్షుడు అంబాల ఓదెలు కోరారు. ఈ మేరకు సీహెచ్‌పీలో మంగళవారం ఎస్ఈ కోటయ్యకు వినతిపత్రం అందించారు. టెండర్‌లో సూచించిన విధంగా 14 మంది డ్యూటీకి రావాలని షరతు విధించడం సరికాదన్నారు. కార్మికులు సందీప్, సురేందర్, జాఫర్, శ్రీశైలం, వెంకటేశ్, సత్తయ్య, బాబు, కుమార్, గోపాల్, మహేశ్, భీమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గుర్తింపు కార్డులు

తాండూర్, మే 13 : రైతులకు భూమి వివరాలతో కూడిన గుర్తింపు కార్డును త్వరలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించేందుకు నిర్ణయించాయని ఏవో సుష్మా అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన వివరాలతో ఆధార్ కార్డును అనుసంధానం చేస్తూ 11 అంకెల గుర్తింపు కార్డును తయారు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులు శంకర్, ధనలక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

కాసిపేట, మే 13 : కాసిపేట తహసీల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం 61 మంది కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ చెక్కులను పంపిణీ చేశారు. తహసీల్దార్ భోజన్న, మండలాధ్యక్షుడు రత్నం ప్రదీప్, ప్రధాన కార్యదర్శి మైదం రమేశ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోలేటి స్వామి, సిరాజ్‌ఖాన్, చంద్రమౌళి, కొక్కెర చంద్ర శేఖర్, పలువురు నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నర్సరీల పరిశీలన

కౌటాల, మే 13 : కౌటాల మండలం సాండ్‌గాం, వీరవల్లి గ్రామాల్లోని నర్సరీలను ఎంపీడీవో బుద్దే రమేశ్ మంగళవారం పరిశీలించారు. మొక్కల ఎదుగుదల, షిఫ్టింగ్, మొక్కల వివరాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనులు, సౌకర్యాలను పరిశీలించి, సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీవో మహేందర్, ఈసీ సంతోష్, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

## ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

లక్సెట్టిపేట, మే 13 : పట్టణంలోని గోదావరి రోడ్డుకు చెందిన తొగరి రాజేశ్ (40) మంగళవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సురేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. తొగరి రాజేశ్–సుమలత భార్యాభర్తలు, వీరికి ఇద్దరు కూతుళ్లు. కొంతకాలంగా భార్యతో కలహాలు రావడంతో నెల క్రితం ఆమె ఇద్దరు పిల్లలతో చొప్పరిపల్లిలోని తల్లిగారింటికి వెళ్లింది. దీంతో మనస్తాపానికి గురైన రాజేశ్, మద్యానికి బానిసయ్యాడు. అదే క్రమంలో ఇంట్లో లుంగీతో ఉరేసుకున్నాడు. రాజేశ్ అక్కయ్య మామిడి రాయబోసు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### పురుగుల మందు తాగి మహిళ..

దండేపల్లి, మే 13 : దండేపల్లి మండలం గూడెం గ్రామానికి చెందిన తోడేటి సులోచన(43) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నదని ఎస్ఐ తహసీనుద్దీన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సులోచన భర్త రవి బతుకుదెరువు కోసం 18 నెలల క్రితం దుబాయ్ వెళ్లాడు. 6 నెలల నుంచి సులోచన మానసిక స్థితి బాగోలేకపోవడంతో కుటుంబ సభ్యులు వైద్యం చేయించారు. అయినా ప్రవర్తనలో మార్పు రాలేదు. ఒంటరిగా ఉన్నప్పుడు తనకు బతకాలని లేదంటూ బాధపడేది. ఈ నెల 9న మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగింది. విషయాన్ని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలిపింది. ఇంటికి చేరుకున్న కుటుంబ సభ్యులు సమీపంలోని ప్రభుత్వ దవాఖానకు, మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి కరీంనగర్ తరలించారు. కాగా, పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందింది. కొడుకు సాయిపవన్ ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### భార్య పుట్టింటికి వెళ్లిందని ఒకరు..

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మే 13 : భార్య పుట్టింటికి వెళ్లిందని మనస్థాపం చెందిన అడ గ్రామానికి చెందిన గణేశ్ మంగళవారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ శ్యాంరావ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అడ గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గణేశ్‌కు వాంకిడి మండలం ఖమాన గ్రామానికి చెందిన శారదతో 20 ఏళ్ల క్రితం వివాహమైంది. కొంత కాలంగా గణేశ్ మద్యానికి బానిసవగా, వచ్చిన డబ్బుతో ప్రతి రోజు మద్యం తాగుతూ భార్యతో గొడవపడేవాడు. దీంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. మనస్థాపానికి గురైన గణేశ్, సోమవారం రాత్రి ఇంట్లో ఉరేసుకున్నాడు. మంగళవాం ఉదయం స్థానికులు గమనించి, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసిఫాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## పుస్తెలతాడు దొంగలించిన వ్యక్తి అరెస్ట్

మంచిర్యాల అర్బన్, మే 13 : మంచిర్యాల బస్టాండ్‌లో ఓ వృద్ధురాలి మెడలో పుస్తెలతాడు దొంగలించిన లక్సెట్టిపేట మండలంలోని ఉత్కూర్ గ్రామానికి చెందిన గాజుల రామరావును మంగళవారం అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల సీఐ ప్రమోద్ రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గత జనవరి 30న మధ్యాహ్నం పొక్కూరు గ్రామానికి చెందిన గద్దె సమ్మక్క మంచిర్యాల బస్టాండ్ నుంచి ఆసిఫాబాద్ వెళ్లేందుకు బస్టాండ్‌లో బస్‌కోసం ఎదురుచూస్తున్నది. ఇంతలో ఓ వ్యక్తి వచ్చి దొంగలున్నారు అని చెప్పి, మెడలోని మూడు తులాల పుస్తెలతాడు లాక్కెళ్లాడు. వృద్ధురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. లక్సెట్టిపేట మండలంలోని ఉత్కూర్ గ్రామానికి చెందిన గాజుల రామరావును అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. తన వద్ద ఉన్న మూడు తులాల పుస్తెలతాడును రికవరీ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ప్రవీణ్ కుమార్, కిరణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకరిపై కేసు

నెన్నెల, మే 13 : మండలంలోని పెద్ద లంబాడి తండా గ్రామంలో గుడుంబా తయారు చేస్తున్న బుర్సా మారయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. పక్కా సమాచారం మేరకు పెద్ద లంబాడీ తండా శివారులోని మామిడితోటలో గాలించగా, 15 లీటర్ల గుడుంబా లభించిందని పేర్కొన్నారు. దానిని స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## బైక్ చోరీ

మంచిర్యాల అర్బన్, మే 13 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రోజారాణి దవాఖాన వద్ద మంగళవారం పార్కింగ్ చేసిన బైక్ చోరికి గురైందని మంచిర్యాల పట్టణ ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. మందమర్రి మండలం రామకృష్ణపూర్‌కు చెందిన పోయిల్ల లక్ష్మణ్ 11వ తేదీన ఉదయం తన ఏపీ01 ఎస్ 0875 నంబర్ గల బైకును రోజారాణి దవాఖాన వద్ద పార్కింగ్ చేశాడు. గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. అనుమానిత ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పోలీసుల నుంచి నిందితుడి పరార్


గజానంద్ (ఫైల్)

లక్సెట్టిపేట, మే 13 : లక్సెట్టిపేట సబ్ జైలుకు రిమాండ్‌పై తీసుకువస్తుండగా, తమ అదుపులో నుంచి ఓ నిందితుడు పారిపోయాడని ఎస్ఐ సురేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నస్పూర్ పోలీస్‌స్టేషన్ నుంచి దొంగతనం కేసులో ఇద్దరిని పోలీసులు మంగళవారం లక్సెట్టిపేట సబ్‌జైలుకు రిమాండ్‌కు తీసుకువస్తున్నారు. కాగా, జైలు బయట నుంచి గజానంద్ పరారయ్యాడు. ఆచూకీ తెలిసినవారు లక్సెట్టిపేట పోలీసులకు సమాచాం అందించాలని తెలిపారు.

## నేడు రైతులకు అవగాహన

హాజీపూర్, మే 13 : హాజీపూర్ మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కృష్ణ తెలిపారు. రానున్న వర్షాకాలంలో రైతులను సాగుకు సన్నద్ధం చేయడంతో పాటు, వ్యవసాయ అనుబంధ విషయాలపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

## సంస్థ ఉన్నతికి కృషి చేయాలి

రెబ్బెన, మే 13 : సింగరేణిలో కొత్తగా ఉద్యోగంలో చేరుతున్న ఉద్యోగులు సంస్థ, తమ కుటుంబ ఉన్నతికి కృషి చేయాలని బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. గోలేటిలోని జీఎం కార్యాలయంలో మంగళవారం మెడికల్ ఇన్‌వ్యాలిడేట్ అయిన ఇద్దరు ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఖైర్‌గూడ ఓసీపీ పీవో మచ్చగిరి నరేందర్, సెక్యూరిటీ అధికారి ఉమాకాంత్, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ అర్చన తదితరులు పాల్గొన్నారు.